# చౌరవ శృంగార వీధి ఆకెళ్ళ శివప్రసాద్

శ్రీదేవి పెళ్లి నిశ్చయమైంది.

తాంబూలాలు పుచ్చుకున్నారు.

ముహూర్తం యింకో నెలరోజుల్లో వుంది.

శ్రవణ్ పెళ్లికొడుకు. పెళ్లి కుదిరింది అనుకుంటుంటే ఆనందంగా వుంది. బెరుగ్గా వుంది. పెళ్లిచూపుల్లో శ్రీదేవిని చూశాడు. అంతా మాట్లాడమన్నా ఏం మాట్లాడాలో తెలీలేదు.

తాంబూలాల రోజునకూడా శ్రీదేవికన్నా ఎక్కువ సిగ్గుపడ్డాడు.

"ఏరా... కాఫీలు, టిఫిన్‌లు చేశావా?" అని ఫ్రెండ్ ఒకడు అడిగాడు.

"అంటే?"

"అదేరా... మిస్‌గా వున్నప్పుడు కిస్సులూ గట్రా...!"

"ఛ! ఛ!"

"ఛ! ఛ! అనకురా! బ్రహ్మాండమైన థ్రిల్‌గా వుంటుందా తరువాత! డేర్ చెయ్యి! క్రీస్తుశకంలో కాదు వున్నది. రెండువేలో సంవత్సరంలో!" అని రెచ్చగొట్టాడు.

శ్రవణ్ రెచ్చిపోయాడు. రెచ్చిపోయిన హడావిడిలోనే శ్రీదేవి యింటికి ఫోన్ చేశాడు, పర్సనల్‌గా మాట్లాడటానికి వస్తున్నానని. అదే ఊపులో వెళ్లిపోయాడు.

శ్రీదేవి కుటుంబసభ్యులు మర్యాదలు చేశారు. పర్సనల్‌గా మాట్లాడాలంటే, శ్రీదేవి తల్లి పేరంటాలున్నాయని, తండ్రి ఫ్రెండ్‌ను కలవాలని వెళ్లిపోయారు.

బామ్మగారు మాత్రం కదల్లేక వుండిపోయారు.

"మా బామ్మకి ఆడియో, వీడియో రెండూ పని చెయ్యవు" నవ్వుతూ అంది శ్రీదేవి.

శ్రవణ్‌కి కాస్త ధైర్యం వచ్చింది.

మొదట రొటీన్ ప్రశ్నలు వేశాడు. ఇంకాస్త ధైర్యం వచ్చింది. గుండెదడ కాస్త తగ్గింది.

బొంగురుపోయిన గొంతు కాస్త స్పష్టంగా వస్తోంది.

సినిమాల గురించిన కబుర్లు అయ్యాయి.

ధైర్యంగా చేతిని తీసి శ్రీదేవి భుజమ్మీద వేశాడు. ఆమె స్పర్శకి చిగురాకులా వణికింది.

ఆ చేతిని అలాగే భుజమ్మీద వుంచేశాడు. వేడి శ్వాసలు మొదలయ్యాయి. ఊపిరి గట్టిగా పీల్చి వదిలాడు.

ఇంకో చేతిని కదిపి మెల్లగా శ్రీదేవి చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు. గోరువెచ్చగా అనిపించింది.

అరక్షణం అలావుండి-

శ్రీదేవి తుళ్లిపడి-

హడావిడిగా టీ.వీ. ఆన్ చేసింది.

"రామ్మా చిలకమ్మా, ప్రేమా మొలకమ్మా" వస్తోంది.

సోఫాలో శ్రవణ్‌కి కాస్త దూరంగా కూచుంది శ్రీదేవి. శ్రవణ్ ధైర్యంగా జరిగాడు.

చేతిని అందుకున్నాడు.

మళ్లీ విద్యుత్తు ప్రసరించింది.

వణుకు. వేడి. తపన. కంగారు... అన్నీ ఒక్కసారిగా కలిగాయ్.

"ఆఁ, సారీ ఒకటి కొన్నాము" లోపలికి నడిచింది చీర తీసుకురావటానికి.

శ్రవణ్‌కి 'టిఫిన్' అన్న మిత్రుడి మాటలు గుర్తొచ్చాయ్.

చప్పున లేచి వెనకగా వెళ్లాడు.

బీరువాలోంచి చీర తీయబోతుంటే-

భుజమ్మీద చెయ్యి వేశాడు.

శ్రీదేవి కంగారుగా వెనక్కి తిరిగేసరికి, భయపడి భుజం వదిలేశాడు.

శ్రీదేవి చీర తీసి చూపెట్టింది. ఆమె చూపుతున్న చీర అడుగుకి చెయ్యి పోనిచ్చి మెల్లగా ఆమె చేతిని గిల్లాడు.

ముసిముసిగా నవ్వింది.

ఆ సాయంత్రం వరకు చాలా సందర్భాల్లో 'కిస్' చేసే ప్రయత్నం చేసి-

అటు బామ్మగారు వున్నారనో-

ఇటు ధైర్యం చాలకనో-

మరొకటో, మరొకటో అనుకుని వదిలేశాడు.

మళ్లీ శ్రీదేవి తల్లిదండ్రులు వొస్తే బావుండదని కదుల్తూ-

వీధిలోంచి వెళ్తూ-

ఫ్లయ్యింగ్ కిస్‌ని ఇస్తున్న శ్రవణ్‌ని చూస్తూ-


## పాఠకులకు మనవి

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక సోమవారం మార్కెట్లోకి విడుదల అవుతుంది. మీ ఊళ్లో, మీ దగ్గరిషాపులో ఆరోజున విడుదల కాకపోతే ఈ కింది చిరునామాకు తెలియచేయండి.

సర్క్యులేషన్ మానేజర్,
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక,
ఎక్స్‌ప్రెస్ సెంటర్, లోయర్ టాంక్‌బండ్,
దోమలగూడ, హైదరాబాదు-500 029.
ఫోన్: 322 3586, 322 6058

-ఎడిటర్

శ్రీదేవి బామ్మ ఫ్లాష్‌బాక్‌లోకి వెళ్లిపోయి-

"ఏమిటో... పెళ్లి కాకముందు మీ తాతా వచ్చారు. ఇలా వదిలారా? నువ్వే చొరవ చూపెట్టాలే అమ్మాయ్!" అంటూంటే ఆవిడ ఆడియో, వీడియోల మీద ధీమాగావున్న శ్రీదేవి కిసుక్కున నవ్వి, అంత కంగారూ పడింది! ■

